క్లుప్తంగా

పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

గుమ్మలక్ష్మీపురం: ఇంటర్మీడియట్ పరీక్షలో ఫెయిల్ అయినవారితో పాటు డిస్కంటిన్యూ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం నవంబరు 30 వరకు గడువు పొడిగించినట్లు గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి కాంపార్ట్‌మెంట్ ప్రస్తావన లేకుండా రెగ్యులర్ సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

టీడీపీ విష ప్రచారం మానుకోవాలి

● ఎంపీపీ కుంబురుక దీనమయ్య

గుమ్మలక్ష్మీపురం: కోట్లాది రూపాయల ప్రజాధనం కొల్లగొట్టి సాక్ష్యాధారాలతో అడ్డంగా దొరికిపోవడంతో మాజీ సీఎం చంద్రబాబునాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో రిమాండ్ ఖైదీగా ఉన్నారని, చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నాయకులు విషప్రచారం మానుకోవాలని ఎంపీపీ కుంబురుకు దీనమయ్య అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కుంభకోణాల్లో ఇరుక్కుపోయి రిమాండ్‌లో ఉన్న చంద్రబాబుకు ఒత్తాసు పలుకుతూ ఉనికిని కాపాడుకునేందుకు టీడీపీ నాయకులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టి అడ్డంగా దొరికిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తన పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఈకేవైసీ తప్పనిసరి



ఈకేవైసీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఏవో హర్షలత

జియ్యమ్మవలస: మండలంలోని అల్లువాడ సచివాలయంలో చేపడుతున్న ఈకేవైసీ ప్రక్రియను వ్యవసాయాధికారి హర్షలత శనివారం పరిశీలించారు. త్వరితగతిన ఈకేవైసీని పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు.మండలంలో ఇప్పటివరకు 20,912 ఎకరాల్లో సాగవుతున్న పంటల వివరాలను నమోదు చేయడం జరిగిందన్నారు. 79 శాతం ఈకేవైసీ పూర్తియినట్లు చెప్పారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటను విక్రయించేందుకు, ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం వర్తించాలన్నా ఈనెల 10లోగా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు.

డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి



సైకిల్ ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

భామిని: మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని, జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని, ఒడియా ఉపాధ్యాయుల నియమకం చేపట్టాలని కోరుతూ కళాశాల విద్యార్థులు శనివారం ర్యాలీ చేపట్టారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర' నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.గంగారాం, సీపీఎం నాయకులు కె.ప్రసాద్, కె.భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన



ఇరిడి గ్రామంలో మహిళ రైతులకు శిక్షణ ఇస్తున్న ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది

గుమ్మలక్ష్మీపురం: ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు చేస్తున్న రైతులంతా పంటకు కావాల్సిన ఎరువులను ప్రకృతిలో లభించే పదార్థాలతో స్వయంగా తయారుచేసుకోవాలని ఏపీసీఎన్ఎఫ్ ఐసీఆర్‌పీలు కె.వెంకటేష్, పాలక శ్రీహరి, సంధ్య, ఎం.ప్రదీప్‌కుమార్ అన్నారు. మండలంలోని ఇరిడి, కన్నయ్యగూడ గ్రామాల్లో రైతులకు జిల్లేడు ద్రావణం తయారీపై శనివారం శిక్షణ ఇచ్చారు. జిల్లేడు ద్రావణం వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో వీఏఏ ఎన్.ఢిల్లేశ్వరరావు తదితరులున్నారు.

టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పార్వతీపురంటౌన్: వివిధ వ్యాధుల నిర్మూలనకు పిల్లల కోసం చేపడుతున్న టీకా కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డీఐవో) టి.జగన్‌మోహన్‌రావు కోరారు. ప్రతీ బుధ, శనివారాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు, ప్రభుత్వాస్పత్రుల పరిధిలో టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శనివారం పార్వతీపురం సౌందర్య నారాయణమూర్తి నగర్ కాలనీలో పార్వతీపురం ఆర్డీవో కె.హేమలత కుమారులకు డీఐవో జగన్‌మోహన్‌రావు పర్యవేక్షణలో వైద్య సిబ్బంది టీకాలు వేశారు. పలు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి రక్షణ కోసం పిల్లలకు షెడ్యూల్ ప్రకారం పూర్తి స్థాయిలో టీకాలు తప్పనిసరిగా వేయాలన్నారు.

ప్రజారోగ్య భద్రతకు పెద్దపీట

● ఊరూరా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
● గ్రామస్థాయిలోనే స్పెషాలిటీ వైద్యసేవలు
● ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

గుమ్మలక్ష్మీపురం:

పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని చాపరాయి బిన్నిడి గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. ప్రజలకు గ్రామస్థాయిలోనే స్పెషాలిటీ వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. తహసీల్దార్ జె.రాములమ్మ, ఎంపీపీ కుంబురుక దీనమయ్య, జెడ్పీటీసీ మండంగి రాధిక, ఎంపీటీసీ ఎం.శ్రీలక్ష్మీ, సర్పంచ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, వైస్ ఎంపీపీలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గుమ్మలక్ష్మీపురం: చాపరాయి బిన్నిడిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి



కురుపాం: ఉదయపురంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన ప్రజలు

పేదలకు వరం: డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్

వీరఘట్టం: పెద్దపెద్ద రోగాల బారిన పడి వైద్యం చేయించుకోలేని పేదలకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ఓ వరమని డీఆర్డీఏ పీడీ పి.కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కిమ్మిలో శనివారం నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ జయంత్‌ప్రసా ద్, సర్పంచ్ గురాన రామ్మోహనరావునాయుడు, ఎంఈఓ జి.గౌరినాయుడు, వైద్యాధికారులు ఉన్నారు.

పాలకొండ రూరల్: మండలంలోని నవగాం గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని డీఎంహెచ్ఓ బి.జగన్నాథం తనిఖీ చేశారు. వైద్యుడు కె.చిరంజీవితో కలిసి రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ టి.నీరజ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పాలకొండ రూరల్: నవగాం ఆరోగ్య సురక్ష శిబిరంలో అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీస్తున్న డీఎంహెచ్ఓ బి.జగన్నాథం



వీరఘట్టం: కిమ్మిలో ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన వారికి టోకెన్లు ఇస్తున్న వైద్య సిబ్బంది

347 మందికి వైద్య పరీక్షలు

కురుపాం: మండలంలోని ఉదయపురం గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొండెంఖల్ పీహెచ్‌సీ వైద్యులు బి.ప్రజ్ఞ, నాగేంద్ర, వినయ్, అమర సింహారెడ్డి సుమారు 347 మందికి వైద్య సేవలందించారు. 70 మందికి రక్త పరీక్షలు చేశారు. మెరుగైన వైద్యసేవలు అవసరమైన వారికి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రావణి, నాగేశ్వరరావు, హెల్త్ విజిటర్ భారతి, సత్యరాజు, ఆశా కార్యకర్తలు శిబిరంలో సేవలందించారు.



కురుపాం: ఉదయపురంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ బి.ప్రజ్ఞ



వీరఘట్టం: కిమ్మిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్



పాలకొండ రూరల్: నవగాం ఆరోగ్య సురక్ష శిబిరంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సర్పంచ్ నీరజ, తదితరులు

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

వీరఘట్టం: పర్యావరణ పరిరక్షణతో పాటు జీవవైవిధ్యం సాధించేందుకు వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వీరఘట్టం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవిబాబు అన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం వన్యప్రాణుల సంరక్షణ అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సీతంపేట: మండలంలోని దోనుబాయి రిజర్వ్ ఫారెస్టు పరిధిలో శనివారం వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌బీఓ దాలినాయుడు ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేశారు. వన్యప్రాణాలను ప్రతీ ఒక్కరూ కాపాడాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



వీరఘట్టం: డిగ్రీ కాలేజీ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవిబాబు

ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

సీతంపేట: స్థానిక సంతోషిమాత ఆలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి శనివారం శంకుస్థాపన చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి టీటీడీ నుంచి రూ.10లక్షలు నిధులు మంజూరైనట్లు చెప్పారు. పనులు త్వరగా పూర్తిచేసి ఆలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేమకోటి సాయికృష్ణ శర్మ, ఎంపీపీ బి.ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కె.సరస్వతి, ఏఎంసీ చైర్మన్ హెచ్.మోహనరావు, సర్పంచ్ కళావతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వీరఘట్టం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు గ్రామాలకు చెందిన ప్రజలు వండవలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతికి శనివారం వినతి పత్రాలు అందజేశారు. సామాజిక భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వీరఘట్టం మేదరివీధికి చెందిన మేదరి కార్పొరేషన్ డైరెక్టర్ గ్రంధి దుర్గమ్మ వినతి అందజేశారు. అలాగే సీతంపేట మండలం జామితోట గ్రామం నుంచి కొండాడ గ్రామం వరకు ఉన్న రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతూ కొండాడ, హుడ్డుబంగి గిరిజనులు వినతి పత్రం ఇచ్చారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సీతంపేట: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కళావతి

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

● ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

సీతంపేట: జగనన్న పాలన దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. స్థానిక సామాజిక భవనంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్ జగన్)' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్య సౌకర్యాలు అందుతున్నాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఇంటి వద్దే మెరుగైన వైద్యసేవలు అందజేస్తున్నామన్నారు. సీతంపేటలో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, స్థానిక 30 పడకల ఆస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి పూర్తిస్థాయిలో వసతులు కల్పించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో అర్హులైన నిరుపేద గిరిజనులకు సాగు హక్కు పత్రాలు ఇచ్చి రైతుభరోసా అందజేస్తున్నట్లు చెప్పారు. గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు గిరిజన గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, తదితర మౌలిక వసతులు కల్పించామన్నారు. కొండదిగువ గ్రామాలకు వరదగోడలు నిర్మించామన్నారు. పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు పాలనకు, వైఎస్ జగన్ పాలనకు తేడాను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈనెల 11 నుంచి సచివాలయాన్ని యూనిట్‌గా తీసుకుని ఇంటింటి ప్రచారం చేపట్టేందుకు కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు సిద్ధం కావాలన్నారు. ప్రతీ గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. రానున్న ఆరునెలలు చాలా కీలకమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ జి.సుమిత్రారావు, ఎంపీపీ బి.ఆదినారాయణ, ఉప ఎంపీపీ కె.సరస్వతి, జెడ్పీకోఆప్షన్ సభ్యులు ఎస్.లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ హెచ్.మోహనరావు, సచివాలయాల కన్వీనర్ జి.కోటేశ్వరరావు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకు లు ఎస్.రాము, ఎం.రామారావు, ఎస్.సాయికుమార్, ప్రకాషరావు, మహేష్, కృష్ణ, భాస్కరరావు, అబ్బాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి

బాలికా విద్యను ప్రోత్సహిద్దాం..



ర్యాలీలో పాల్గొన్న ఐటీడీఏ డీడీ మంగవేణి, డిప్యూటీ ఈఓ లిల్లీరాణి, తదితరులు

భామిని: మండల కేంద్రంలో 'సంకల్ప సప్తహ' కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ డీడీ మంగవేణి, డిప్యూటీ ఈఓ లిల్లీరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని బాలికా విద్యను ప్రోత్సహించాలని నినాదాలు చేశారు. స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద మానవహారం చేపట్టారు. ఎంఈఓలు ఎ.శ్రీనివాస్, వి.భాస్కరరావు, ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, బి.శారద, ఆర్.శివకుమార్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

బత్తిలిలో ఏర్పాటుచేసిన విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను డిప్యూటీ ఈఓ ఆర్.విజయకుమారి ప్రారంభించారు. బత్తిలి జెడ్పీహెచ్‌సీలో హెచ్ఎం ఆర్.వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.

ఏరియా ఆస్పత్రిలో వైద్యసేవలపై సంతృప్తి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఆస్పత్రిని శనివారం ఆమె సందర్శించారు. ఓపీ విభాగాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో సేవలందిస్తున్న వైద్యాధికారులను అభినందించారు. రిఫరల్ కేసులు లేకుండా చూడాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిస్థాయిలో అందించడం, ఉద్యోగులకు ఈహెచ్ఎస్ సేవలు పెట్టడం బేషుగ్గా ఉందన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు వైద్య సేవలు బాగా అందిస్తున్నారన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి అవసరమైన అంశాలపై, కొనుగోలు చేయాల్సిన వైద్యపరికరాలపై ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావుతో చర్చించారు. ఎక్స్‌రే సీఆర్ఎంటీ వచ్చిందని, రేడియాలజీ ద్వారా రోజుకు వంద వరకు స్కాన్‌లు చేస్తున్నామని, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, ఎంపీడీఓ కె.గీతాంజలి, ఏఎంసీ చైర్మన్ హెచ్.మోహనరావు, స్థానిక సర్పంచ్ ఎ.కళావతి, సెక్రటరీ సుదర్శనరావు పాల్గొన్నారు.

జూట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్ష విరమణ

సాలూరు: మండలంలోని జీగిరాం జ్యూట్ ఫ్యాక్టరీ కార్మికులు శనివారం దీక్ష విరమించారు. ఫ్యాక్టరీ కార్మిక జేఏసీ నాయకులు పువ్వల శ్రీనివాసరావు, అల్లు సూరప్పనాయుడు, ఎస్.వై.నాయుడు మాట్లాడుతూ, కార్మికులకు అండగా ఉంటానని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర హామీ ఇచ్చారని, అందుకే గత 47 రోజులుగా చేస్తున్న రిలేనిరాహార దీక్షను తాత్కాలికంగా విరమించామన్నారు. ఫ్యాక్టరీ తెరిపించేందుకు డిప్యూటీ సీఎం కృషి చేస్తానన్నారని, ఆయనకు తమ ధన్యవాదాలన్నారు. జేఏసీ నాయకులు సింహాచలం, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ఊపిరి

● ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

భామిని: ప్రజా సంక్షేమమే ఊపిరిగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారని, ఆయన్ను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని సింగిడిలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి(వై ఏపీ నీడ్ జగన్)' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు, విద్యుత్, తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. నాడు–నేడు ద్వా రా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. నవరత్న పథకాల ద్వారా పేదల ఇళ్లలో సంతోషాల వెలుగులు నింపిన సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మండలంలోని 87 గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు హాజరైనందుకు సంతోషంగా ఉందని పార్టీ పరిశీలకుడు బొడ్డు కృష్ణమూర్తి అభినందించారు. మనస్పర్ధలను వీడి, సమన్వయంతో పని చేసి ఎమ్మెల్యే కళావతిని గెలిపించుకుందామన్నారు. అనంతరం శాసనసభ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొవ్వాడ చిరంజీవులు, టింగ అన్నాజీరావు, వైస్ ఎంపీపీ బి.ధర్మారావు, జేసీఎస్ కోఆర్డినేటర్ కె.చంద్రశేఖర్, నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షు డు దమలపాటి ఉమామహేశ్వరరావు, సొసైటీ చైర్మన్ గెల్లంకి రమేష్, శివ్వాల తిరుపతి, కిల్లారి ఫాల్గుణరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కళావతిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కళావతి

● ఎమ్మెల్యే కళావతి

పాలకొండ: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎక్కడా వివక్ష లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందుతున్నాయన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలతో తమ కుటుంబాల్లో సంతోషాలు నింపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తామంతా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కనపాక సూర్యప్రకాష్‌రావు, పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మథరావు, ఎంపీపీ బొమ్మాలి భాను, వైస్ ఎంపీపీ వాకముడి అనీల్‌కుమార్, జిల్లా వ్యవసాయ మండలి సభ్యులు శాసుబిల్లి జనార్దనరావు, పార్టీ నాయకులు బచ్చల రాము, బలగ నాయుడుబాబు, పతివాడ మోహనరావు, శాసుబిల్లి శంకరావు, కడగల రమణ, బూరాడ తేజేశ్వరరావు, భూముల పెంటయ్య, మజ్జి వెంకటరమణ, వాన కోటేశ్వరరావు, ఎం.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి డిమాండ్

కురుపాం: మండలంలోని బియ్యాలవలస పంచాయతీ మంత్రజోల గిరజన మహిళలు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసి విక్రయిస్తున్న ఆకుకూరలకు, పంటలకు మంచి డిమాండ్ పలుకుతోందని ఏపీసీఎన్ఎఫ్ ఎన్ఎఫ్ఏ జి.అన్నపూర్ణ, జి.నిర్మలాదేవి, అన్నారు. మండలంలోని మంత్రజోల, మూలిగూడ జంక్షన్ వద్ద కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, దుంపలు విక్రయిస్తున్నట్లు చెప్పారు. రసాయన ఎరువులు వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలో వీటిని సాగు చేస్తున్నట్లు తెలిపారు.



మంత్రజోలలో కూరగాయలను విక్రయిస్తున్న గిరిజన రైతులు